తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఎడిటర్: బక్క రవీందర్
బుధవారం 28, ఆగస్టు 2024

కవిత పర్మినెంట్‌గా జైల్‌లో ఉండాలా?... తలసాని ఆగ్రహం 2లో

సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707



## సెప్టెంబర్ 17 నుంచి
# ప్రజా పాలన సభలు

హైదరాబాద్: సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

- రేషన్, హెల్త్ కార్డులే ఎజెండా
- పది రోజుల పాటు కార్యక్రమం
- అధికారుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- రేషన్ కార్డులు, హెల్త్ కార్డులను జారీ చేసేందుకు అవసరమైన వివరాల కోసం ప్రజాపాలన
- క్షేత్రస్థాయిలో సిబ్బందిని సన్నద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- తొలి విడత ప్రజాపాలనలో 1.25 కోట్ల దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడి



సచివాలయంలో ముఖ్యమంత్రి , మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి నేడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి%ొ% ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా%ొ% రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా%ొ%? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. %హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్

మిగతా 2లో

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు

- శరతులతో బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు
- 10 లక్షల విలువైన షూరిటీ సమర్పించాలి.
- కేసుపై మీడియా ముందు మౌనముద్ర
- పాస్ పోర్టు సరెండర్ చేయాల్సిందే
- ఈడీ, సిబిఐల విచారణ పూర్తి
- అందుకే కవిత బెయిల్ మంజూరు చేశామన్న ధర్మాసనం




న్యూఢిల్లీ –లిక్కర్ స్కామ్ లో జైలులో ఉన్న కవితకు నేడు బెయిల్ లభించింది.. సుప్రీం కోర్టు నేడు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గా, ఈడీ తరపున ఏఎస్పీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సిన ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు రూ.10 లక్షల విలువైన రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. కేసు గురించి మీడియా ముందు

# ఇక పాఠశాలల్లో స్పోర్ట్స్ పీరియడ్ మస్ట్

- ఉప ముఖ్యమంత్రి భట్టి-ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభం-ప్రతి ఏటా పాఠశాలలో క్రీడా పోటీలు
- గ్రామీణ క్రీడాలకు ప్రాధాన్యత ఇస్తాం-క్రీడా నగరంగా హైదరాబాద్ ను చేస్తాం



హైదరాబాద్: ఇకపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో తప్పనిసరిగా స్పోర్ట్స్ కు సంబంధించిన పీరియడ్ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్ బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల క్రీడా పోటీలను నేడు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు.
%ప్రపంచ స్థాయిలోనే తెలంగాణ నుంచి అద్భుతమైన క్రీడాకారులు తయారు కావాలని జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో తెలంగాణకు ప్రాధాన్యం పెరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఇందు కోసం హైదరాబాద్ లో జాతీయ క్రీడలను నిర్వహించేలా కేంద్రాన్ని అనుమతి కోరతామని అన్నారు. ఇప్పటికి క్రీడలు నిర్వహించుకునేందుకు నిధుల కొరత లేదని అన్నారు. భవిష్యత్ లోనూ క్రీడా నిధులు పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. తగిన శారీరక శ్రమను ఇచ్చే క్రీడలు లేక విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని..చిన్నప్పటినుంచే వారిని శారీరక శ్రమను ఇచ్చే క్రీడలకు సంసిద్ధం చేసే దిశగా పాఠశాలలు కృషి చ్ఛేలని అన్నారు.
ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి వుండాలని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ, ఒలింపిక్ వేదికలపై తెలంగాణ క్రీడాకారులు విజయాలు సాధించాలని అన్నారు. గత పాలకుల హయాంలో కేటాయించిన క్రీడా సామాగ్రి, క్రీడా ప్రాంగణాలను తగిన రీతిగా మరమ్మతులు చేయించి ఉపయోగించుకుంటామని..తప్పని సరిగా పాఠశాల దశ నుంచే క్రీడా స్ఫూర్తిని ప్రతి విద్యార్థి కలిగి వుండాలని తమ ధ్యేయమని అన్నారు. ఇందుకోసం అవసరమైతే క్రీడా ఉపాధ్యాయ పోస్టులను పెంచుతామని అన్నారు.

# డాక్టర్ల భద్రతపై జాతీయ టాస్క్ ఫోర్సు తొలి భేటీ




న్యూఢిల్లీ: దేశంలోని ఆరోగ్య సంరక్షకుల భద్రత, రక్షణ కోసం ప్రొటోకాల్ రూపొందించేందుకు సుప్రీం కోర్టు నియమించిన జాతీయ టాస్క్ ఫోర్సు మంగళవారం నాడిక్కడ మొట్టమొదటిసారి సమావేశమై ఈ అంశంపై అన్ని భాగస్వామ్య పక్షాలతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని నిర్ణయించింది. కోల్‌కతలోని ఆర్‌జి కార్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో ఒక పోస్టు గ్రాడ్యుయేట్ ట్రెయినీ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలకు దారితీయడంతో ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు గతవారం 10 మంది సభ్యులతో జాతీయ టాస్క్ ఫోర్సు(ఎన్‌టిఎఫ్)ను ఏర్పాటు చేసింది. దేశవ్యాపగా ప్రజలు, వివిధ భాగస్వామ్యపక్షాల

మిగతా 2లో

# బిజెపిని ఢీకొనేందుకే కాంగ్రెస్‌తో ఒప్పందం: ఫరూఖ్ అబ్దుల్లా



శ్రీనగర్ : సంఘటిత కూటమిగా బిజెపిని ఢీకొని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్‌తో సీట్ల పంపకం ఒప్పందం కుదుర్చుకున్నట్లు నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా మంగళవారం వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ కూటమి ప్రయత్నిస్తుందని వారు తెలిపారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌సి, కాంగ్రెస్ వరుసగా 51, 32 సీట్లకు పోటీ చేయడానికి అంగీకరించిన మరునాడు ఎన్‌సి అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ, ఒక సంకీర్ణంలో భాగస్వామ్య పక్షాలు పరస్పరం సర్దుబాటు చేసుకోవలసి ఉంటుందని అన్నారు. 'ఒక సంకీర్ణంలో ఎవరైనా పలు విషయాలు భరించవలసి వస్తుంది. కొన్ని (సీట్లు) రాబట్టేందుకు కొన్ని (సీట్లను) వదులుకోవలసి ఉంటుంది. సంకీర్ణం తీసుకున్న తుది నిర్ణయం ఎంతో మంచిది. భగవంతుడు కరుణిస్తే, సంకీర్ణం గెలిచి ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే యత్నం చేస్తుంది' అని ఫరూఖ్ పుల్వామా జిల్లా అవంతిపోరా ప్రాంతంలో విలేకరులతో చెప్పారు. 'మా లక్ష్యాలు మంచివైతే మేము విజయం సాధిస్తాం' అని ఆయన అన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు వెళుతున్న లోక్‌సభ మాజీ సభ్యుడు, పాంపోర్ సీటుకు ఎన్‌సి అభ్యర్థి జస్టిస్ (రిటైర్డ్) హస్నైన్ మసూది వెంట ఫరూఖ్ అబ్దుల్లా ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా అనంతనాగ్ జిల్లా బిజ్‌బెహరాలో విలేకరులతో మాట్లాడుతూ, 'కాంగ్రెస్‌తో సీట్ల పంపిణీ ఒప్పందం కుదిరింది. బిజెపి, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలపై సంఘటిత కూటమి ఏర్పాటు

మిగతా 2లో

# ముంబై కి ధీటుగా గ్రేటర్ లో గణేష్ ఉత్సవాలు

- ఏర్పాట్లపై మంత్రులు పొన్నం, దుద్దిళ్ల సమీక్ష
- ప్రజా ప్రభుత్వంలో తొలి పండుగ ఇది
- భారీగా నిర్వహణకు ప్రజలు సహకారం కావాలి
- నిబంధలను పాటించాలని పోలీస్ కమిషనర్ వినతి




హైదరాబాద్: ముంబై తో సమానంగా గణేష్ ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వినాయకచవితి నేపథ్యంలో గణేష్ ఉత్సవాలు ఏర్పాట్ల పై ఏంసిఆర్ హెచ్ ఆర్ డిలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ.. ముంబై తో సమానంగా గణేష్ ఉత్సవాలు మనం జరుపుకుంటామన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా అన్ని ఏర్పాట్లు చేస్తాయన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. ఇప్పటికే పోలీస్ కమిషనర్లు అన్ని రకాల సర్వేలు

మిగతా 2లో

# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన సభలు

అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముప్పై వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేశామని, ఇంకో ముప్పై ఐదు వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకాల కోసం చిత్త శుద్ధి తో పని చేస్తున్నామని, ఆయన అన్నారు. సివిల్స్ విద్యార్థులకు అతస్థైర్యం ఇవ్వడం కోసం మా ప్రయత్నమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొందరికి లక్ష చిన్నది కావచ్చు.. కొంద రికి లక్ష ఎక్కువ కావచ్చు అని, కానీ మేము మీకు అండగా ఉన్నాం అని చెప్పడం కోసం మా ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. మీరు మా కుటుంబ సభ్యు లు అని చెప్పే ప్రయత్నం మాది అని, చాలా కాలం సచివాలయం లేదని, సచివాలయం వచ్చాకా.. ఎవరికి అనుమతి లేద న్నారు. అలాంటి పరిస్థితి నుండి ఇది ప్రజలది అని నమ్మకం కలిగించే ప్రయ త్నం చేశామని ఆయన తెలిపారు. అందుకే మిమ్మల్ని కూడా ఇక్కడికే రప్పించామని, ఇంటర్వ్యూలలో కూడా ఐఏఎస్ కి సెలక్ట్ అవ్వాల న్నారు సీఎం రేవంత్ రెడ్డి.అంతేకాకుండా..మన పిల్లలు ఎందుకు ఐఏఎస్ లుగా ఎందుకు ఎంపిక కాకూడదు అని మేము ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పరీక్షల మీద దృష్టి పెట్టండి. తెలంగాణలో విద్య సర్టిఫికెట్ కోర్సులకు పరిమితం అవుతుంది. పరిశ్రమలు పెట్టడానికి వచ్చే వాళ్లంతా .. వృత్తి నైపుణ్యం కలిగిన వాళ్ళ కోసం వెతుకు తున్నారు.విద్యార్థులకు.. కంపనీలకు గ్యాప్ కనిపి స్తుంది. అందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు. వచ్చే ఏడాది నుండి స్పోర్ట్స్ యూనివర్సిటీ. గచ్చిబౌలి స్పోర్ట్ విలేజ్ పదేళ్లుగా నిరుపయోగంగా మారింది. ప్రతి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. ఈ ఏడాది బడ్జెట్ లో ఐదు వేల కోట్లు పెట్టాం.. 100 నియోజక వర్గాల్లో కట్టబోతున్నం. పది పదిహే ను రోజుల్లో %జ౩% ల నియా మకం. గతంలో పరీక్షలు పెట్టాలి అని ఆందోళన జరిగేది. ఇప్పుడు మేము పరీక్ష పెడుతుంటే..కొందరు వద్దు అని ఆందోళన చేయిస్తున్నారు.

కొందరు ఉద్దేశ పూర్వకంగా రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. గతంలో ఇలాగే రెచ్చగొట్టి విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకు న్నారు. వాళ్ళ త్యాగం మీద రాజకీయం చేశారు. వాళ్ళ ఉద్యోగాలు పోగానే మళ్ళీ విద్యార్థుల రెచ్చగొడు తున్నారు. విద్యార్దులు ఎందు కు.. బావ బమ్మార్దు లు దుక్కలెక్క ఉన్నారు.. మీరు దీక్షలు చేయండి వాళ్లు వీళు చేసే విద్యార్దు లు కుట్రలకు లొంగకండి. సివిల్స్ ఇంటర్వ్యూలకు కూడా ఆర్థిక సాయం చేస్తాం.

మా ప్రాధాన్యత రైతు లు..విశ్వ విద్యాలయం .. ఉద్యోగాలు. గత పాలకు లకు ప్రాధాన్యత ఇది కాదు.. భవనాలు%ఔ%ఆస్తులు వారి ప్రాధాన్యత.. నల్గొండ జిల్లాలో ఎస్పెల ఎంపిక ఎక్కువ ఉంటుంది. 30 ఏండ్లు నుండి అక్కడ పోటీ ఎక్కువ. ప్రతి గ్రామం లో పోటీ పెరిగి %వా×% లు అవుతున్నారు. సివిల్స్ కూడా అలాగే పోటీ పడాలి.మెయిన్స్ కి వెళ్ళాలి.. మీకు ఏ సమస్య వస్తె.. మీకు అన్నగా నేను అండగా ఉంట' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు

ప్రస్తావించ కూడదని, సాక్షులను ప్రభావితం చేయకూడదని షరతులు విధించింది. అలాగే సంబంధిత అధికారులకు కవిత పాస్‌పోర్ట్‌ను అప్పగించాలని సూచించింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై నేడు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టగా.. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ పొందే అర్హత ఉందని తెలిపారు.ఇప్పటికే కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయని రోహత్గీ తెలిపారు. ఈడీ, సీబీఐ కేసులో ఇప్పటికే విచారణ పూర్తయ్యిందని న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఈడీ కేసులో 5 నెలలుగా కవిత జైల్లో ఉన్నారని అన్నారు. సీబీఐ కేసులో 4 నెలలుగా జైలులో ఉన్నారని చెప్పారు. ఈ కేసులో మొత్తం 493 మంది సాక్షుల విచారణ ముగిసిందని అన్నారు. కేసులో ఛార్జ్‌షీట్లు కూడా దాఖలు చేశారని తెలిపారు.కవిత దేశం విడిచి పారిపోయే అవకాశం లేదని రోహత్గీ అన్నారు. కవితకు బెయిల్ పొందే అర్హత ఉందని తెలిపారు. రూ.100 కోట్లు చేతులు మారినట్లు ఆరోపణలు మాత్రమే అని అన్నారు. దర్యాప్తు సంస్థలు అడిగిన ఫోన్లను కవిత ఇచ్చారని చెప్పారు. ఫోన్లు మార్చడంలో తప్పేముందని ప్రశ్నించారు. సౌత్ గ్రూప్ 100 కోట్లు అంటున్నారని.. కానీ దాన్ని రికవరీ చేయలేదని తెలిపారు. 493 మంది సాక్షులను విచారించారని అన్నారు. సాక్షులను బెదిరించారని చెబుతున్నారని.. కానీ ఎక్కడా ఎందుకు కేసులు నమోదు కాలేదని ప్రశ్నించారు. కవిత ఎవరినీ బెదిరించలేదని స్పష్టం చేశారు.విచారణలో తీవ్ర ఆలస్యం జరుగుతుందని అన్నారు. సిసోడియాకు ఇచ్చిన బెయిల్ అంశాలే కవితకు వర్తిస్తాయని తెలిపారు.దీనిపై ఈడీ న్యాయవాదిఎస్వీ రాజు తన వాదనను వినిపిస్తూ, కవిత దర్యాప్తుకు సహకరించడం లేదన్నారు.అయితే నేరం జరిగింది అనడానికి ఆధారం ఏముందని ను అడిగింది ధర్మాసనం .కవితను రెండేళ్లుగా వాడిన మొబైల్ ఫోన్ల ను అడిగామని,కవిత వాటిని ఇచ్చారని తెలిపారు .అయితే మొబైల్ ఫోన్లను ఫార్మాట్ చేసారా..డేటా డిలీట్ చేసారా అని అడిగామని, అందుకు కవిత తనకు తెలీదు అన్న సమాధానాలు ఇచ్చారన్నారు న్యాయవాది. ఈడీ కవితను అడిగిన ప్రశ్నలు..కవిత ఇచ్చిన సమాధానాలను కోర్టుకు తెలిపిన ఎస్వీ రాజు

కవిత సమాజ సేవలో ఉన్నారని, విద్యార్హతలు..సమాజంలో వారి కుటుంబానికి గుర్తింపు ఉందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యాలకు అడ్డుపడిన న్యాయవాది వ్యక్తి గత హోదా ను బెట్టి బెయిల్ మంజూరు చేయడం కుదరదన్నారు.. క్రైమ్ డేటా రికార్డులో నిందితులతో జరిపిన చాటింగ్స్ ఉన్నాయని ప్రస్తావించారు . బుచ్చిబాబు ,అభిషేక్ బోయినపల్లితో జరిపిన చాట్స్ గురించి తనకు తెలియదని కవిత చెప్పారన్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి,శరత్ చంద్రా రెడ్డి నుంచి నిధులను సమకూర్చి కవిత ఆప్ కి అందజేశారని వాదించారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ను కలిసిన తరువాత మాగుంట శ్రీనివాసులు రెడ్డి వెళ్లి కవితను కలిశారన్నారు.. కేసులో కవిత పాత్ర గురించి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కేజ్రీవాల్ తదితరులు చెప్పిన అంశాల గురించి వివరించారు. దీనిపై ముకుల్ రోహత్గీ కౌంటర్ ఇస్తూ, కవిత ఎవరినీ బెదిరించలేదని స్పష్టం చేశారు.విచారణలో తీవ్ర ఆలస్యం జరుగుతుందని అన్నారు. సిసోడియాకు ఇచ్చిన బెయిల్ అంశాలే కవితకు వర్తిస్తాయని తెలిపారు. ఇప్పటికే విచారణ పూర్తి కావడంతో బెయిల్ ఇవ్వాల్సిందేనని ముకుల్ ధర్మాసనాన్ని కోరారు..ఈ ఏడాది మార్చి 15న కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహాడ్ జైలుకు తరలించారు.ఢిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. నేడు బెయిల్ రావడంతో కవిత జైలు నుంచి నేడే విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

**నేను కేసీఆర్ బిడ్డను.. వడ్డీతో సహా చెల్లిస్తా: కవిత వార్నింగ్**

తీహార్ జైలు నుంచి విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నన్ను అన్యాయంగా జైల్లో పెట్టినవారికి వడ్డీతో సహా చెల్లిస్తానని కవిత వార్నింగ్ ఇచ్చారు. సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం కాసేపటి క్రితం కవిత జైలు నుంచి విడుదల అయ్యింది. ఈ సందర్భంగా కుబుంబ సభ్యులను కౌగిలించుకుని కవిత ఎమోషన్ అయ్యారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత%ఔ% పిల్లలను వదిలి ఐదున్నర నెలలు జైలులో ఉండటం ఇబ్బందికర విషయం. నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదు. మొండిదాన్ని.. మంచిదాన్ని. అనవసరంగా నన్ను జైలుకు పంపి జగమొండిని చేశారు. నన్ను నా కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. చట్టబద్ధంగా నా పోరాటం కొనసాగిస్తా. క్షేత్ర స్థాయిలో మరింత నిబద్ధతగా పనిచేస్తాం" అని కవిత వార్నింగ్ హెచ్చరించారు.

## ముంబై కి ధీటుగా గ్రేటర్ లో గణేష్ ఉత్సవాలు

నిర్వహించారన్నారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది మొదటి గణేష్ పండుగ అని తెలిపారు. అందరి సహకారంతో ఈ పండుగ ఘనంగా నిర్వహిస్తామన్నారు.

**అనుభవజ్ఞులు సలహాలు తీసుకుంటాం .. మంత్రి దుద్దిళ్ల**

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లానే ఈ సారి కూడా గణేష్ ఉత్సవ ప్రిపరేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణ లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇక్కడికి వచ్చిన కమిటీ సభ్యులకు ఎన్నో ఏళ్ల అనుభవం ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కి సంభందిచిన ఈ గణేష్ ఉత్సవాలకు మీ సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించామన్నారు. పెద్దలు ఇచ్చే సూచనలు తీసుకుని గణేష్ ఉత్సవాలు జరిపించాలని అధికారులను కోరుతున్నామని తెలిపారు.

**భారీగా భద్రత..**

హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల బందోబస్తు ముంబై తో సమానంగానే ఉన్నామన్నారు. గత సంవత్సరం కూడా 50 వేలకు పైగానే విగ్రహాలు వెలిశాయన్నారు. గణేష్ ఉత్సవ బందోబస్తు చాలా పెద్దదే అని, , ఇతర వ్యవస్థలతో కో ఆర్డినేట్ చేసుకుని పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. నిమజ్జనం సమయంలో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. క్రేన్ల ఏర్పాటు కూడా డిఫెక్ట్ లేని వాటిని సెలెక్ట్ చేసుకోవాలన్నారు. క్రేన్ కి ఆల్టర్నేట్ డెవర్లను కూడా అందుబాటులో ఉండేలా చూసుకుంటే. ఆలస్యం జరగకుండా నిమజ్జనం జరుగుతుందని సీపీ తెలిపారు.

## బిజెపిని ఢీకొనేందుకే కాంగ్రెస్‌తో ఒప్పందం: ఫరూఖ్ అబ్దుల్లా

చేసి, ఎన్నికల్లో పోటీ చేసి, విజయావకాశాలను మరింత పెంచుకునేందుకే ఈ యత్నం' అని చెప్పారు. సీట్ల పంపకం ఒప్పందం గురించి ఒమర్ ప్రస్తావిస్తూ, గత 5 నుంచి 10 సంవత్సరాలుగా కష్టించి పని చేసిన, ఎన్నికల్లో పోటీ చేయాలని అభిలషించిన నేతలు కొందరికి అభ్యర్థిత్వం దక్కలేదన్నది తనకు తెలుసు అని చెప్పారు.'మా మిత్రులు అనేక మంది 510 సంవత్సరాలుగా బాగా శ్రమించారని, ఎన్‌సి టిక్కెట్లపై పోటీ చేయాలని ఆకాంక్షించారని గ్రహించాను. కానీ, దురదృష్టవశాత్తు ఈ సీట్ల పంపిణీలో వారిలో కొందరిని తప్పించవలసి వచ్చింది. అందుకు విచారిస్తున్నాం. మున్ముందు వారికి అవకాశం కల్పించాలని అనుకుంటున్నాం. సంస్థకే కాకుండా ప్రజలకు కూడా సేవ చేసే అవకాశం వారికి లభించాలి' అని మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలుకు వెళు తున్న బిజ్‌బెహరా అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఎన్‌సి అభ్యర్థి బషీర్ అహ్మద్ వీరి వెంట ఒమర్ ఉన్నారు.

## డాక్టర్ల భద్రతపై జాతీయ టాస్క్ ఫోర్సు తొలి భేటీ

నుంచి సూచనలు కోరేందుకు సజెషన్స్ టు ఎన్‌టిఎఫ్ పేరిట కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక జాతీయ పోర్టల్‌ను కూడా రూపొందించింది. మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన లింక్ అందుబాటులో ఉందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ పోర్టల్‌కు వచ్చే సూచనలను క్రోడీకరించి ఎన్‌టిఎఫ్ సభ్యులకు అందచేస్తామని అధికారులు చెప్పారు. క్యాబినెట్ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన నేటి సమావేశంలో హోం కార్యదర్శి, ఆరోగ్య శాఖ కార్యదర్శితోసహా సభ్యులందరూ పాల్గొన్నట్లు వారు చెప్పారు. వివిధ అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారని, వారు తమ సూచనలను కూడా సమావేశంలో తెలియచేశారని అధికారులు వివరించారు. వివిధ భాగస్వామ్యపక్షాలు తమను నేరుగా సంప్రదించాయని, దాదాపు 300 నుంచి 400 సూచనలు తమకు అందాయని ఎన్‌టిఎఫ్ సభ్యులు తెలియచేసినట్లు అధికారులు తెలిపారు.ఎన్‌టిఎఫ్ సభ్యులతో కలసి ఆరోగ్య శాఖ కార్యదర్శి వివిధ ప్రధాన భాగస్వామ్యపక్షాలతో విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతారని వారు వివరించారు. వైద్య సంస్థలలో అందుబాటులో ఉన్న భద్రతా చర్యలపై సమాచారాన్ని అందచేయవలసిందిగా రాష్ట్రాలను కూడా కోరినట్లు వారు చెప్పారు.

# 18 రాష్ట్రాల సిఎస్‌లు, ఆర్థిక కార్యదర్శులు సుప్రీంలో హాజరు

న్యూఢిల్లీ: న్యాయాధికారుల వేతనం, పింఛన్ బకాయిలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాల చెల్లింపుపై రెండవ జాతీయ జ్యుడీషియల్ వేతన కమిషన్ (ఎస్ఎన్‌జెపిసి) సిఫార్సులను తాము అమలు చేసిందీ లేనిదీ వివరించేందుకు అరుదైన దృశ్యంగా 18 రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు (సిఎస్‌లు), ఆర్థిక శాఖ కార్యదర్శులు మంగళవారం సుప్రీం కోర్టు ముందు హాజరయ్యారు. భవిష్యత్తులో వ్యక్తిగత హాజరు నుంచి తమను మినహాయించాలని అత్యున్నత స్థాయి ప్రభుత్వ అధికారులు విజ్ఞప్తి చేయగా కోర్టు అంగీకరించింది.మాజీ న్యాయమూర్తులు, న్యాయాధికారుల కోసం సంక్షేమ, ఇతర కార్యక్రమాల అమలుపై అఖిల భారత న్యాయమూర్తుల సంఘం (ఎఐజెఎ) పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం విచారిస్తున్నది. 'రాష్ట్రాల సిఎస్‌లు, ఆర్థిక శాఖ కార్యదర్శులను పిలవడం మాకు ఏ మాత్రం సంతోషకరం కాదు. కానీ, రాష్ట్రాల న్యాయవాదులు అదే పనిగా విచారణల సమయంలో గైర్‌హాజరవుతున్నారు' అని ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పర్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎస్‌సి తీర్పు, ఆదేశాలను రాష్ట్రం పాటించిందని పశ్చిమ బెంగాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది చెప్పినప్పుడు బెంచ్ ఆ వ్యాఖ్య చేసింది. ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, మధ్య ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, అస్సాం, నాగాలాండ్, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఝూరండ్, కేరళ, బీహార్, గోవా, హర్యానా, ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు. ఆర్థిక శాఖ కార్యదర్శులు సిజెఐ కోర్టు గదిలో హాజరయ్యారు. వారు తమ న్యాయవాదులకు



సాయంచేస్తూ కనిపించారు. సుప్రీం ఆదేశాలను తాము గణనీయంగా పాటించామని, వర్చువల్‌గా హాజరయ్యేందుకు తమను అనుమతించాలని అంటూ తమ న్యాయవాదుల ద్వారా చెప్పించి కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కాకుండా తప్పించుకునేందుకు కొందరు సిఎస్‌లు ఈ నెల 22 వరకు ప్రయత్నించారు.అయితే,. బెంచ్ వెనుకకు తగ్గలేదు. కొంత మంది అధికారుల కోసం మినహాయింపు ఇవ్వజాలమని బెంచ్ స్పష్టం చేసింది. 'చెప్పుకోదగిన అమలు నాకు కనిపించలేదు. వారు మా ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలి లేదా మేము వారిపై నాన్‌బెయిలబుల్ వారంట్లు (ఎన్‌బిడబ్లు)జారీ చేస్తాం' అని సిజెఐ 22న హెచ్చరించారు. జనవరి 4 నాటి తమ తీర్పును. పూర్వపు ఆదేశాలను 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పాటించడం పట్ల బెంచ్ మంగళవారం సంతృప్తి వ్యక్తంచేసి, విచారణను ముగించింది. అగ్రశ్రేణి అధికారులు ఇక మీదట వ్యక్తిగతంగా హాజరుకానవసరం లేదని బెంచ్ తెలిపింది. కొన్ని రాష్ట్రాల విషయంలో వాటి సంబంధిత ఆర్థిక శాఖ అధికారులు న్యాయాధికారుల వేతనం, పింఛన్, భత్యాలకు సంబంధించిన బకాయిల క్లెయిములను నాలుగు వారాల్లోగా పరిష్కరించవలసి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. వ్యవహారంలో అమికస్ క్యూరీగా బెంచ్‌కు సాయపడుతున్న సీనియర్ న్యాయవాది కె పరమేశ్వర్ ఆదిలో మాట్లాడుతూ, మధ్య ప్రదేశ్, తమిళనాడు, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ వంటి కొన్ని రాష్ట్రాలు కోర్టు ఆదేశాలను పాటించాయని తెలియజేశారు. ఈ విషయాన్ని బెంచ్ ముగిస్తూ, న్యాయాధికారుల వ్యక్తిగత ఫిర్యాదులను ఇందు కోసం ఏర్పాటైన హైకోర్టు న్యాయమూర్తుల కమిటీ ఇక పరిశీలించగలదని చెప్పింది. వేతన విధానం, పింఛన్, కుటుంబ పింఛన్, భత్యాలకు సంబంధించినవి ఎస్ఎన్‌జెపిసి సిఫార్సులు. జిల్లా న్యాయవ్యవస్థ పని పరిస్థితుల నిర్ధారణకు ఒక శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కూడా కమిషన్ సూచించింది.

## తెలంగాణకు వాతావరణ కేంద్రం హెచ్చరిక!

తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో రానున్న ఆరు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అంతేకాదు ఈనెల 29వ తేదీ నాటికి తూర్పు మధ్య పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ వెల్లడించింది.ఇక ఇప్పటికే హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పిన ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయి.దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (%×వీణ%) పలు రాష్ట్రాలకు వర్ష (%ఖీఱఅం%) సూచనలు ఉన్నాయని తెలిపింది.ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో గుజరాత్‌కు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు, మూడు రోజులు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. %×వీణ% గుజరాత్‌ను 'ఫ్లాష్ ఫ్లడ్ రిస్క్' జోన్‌గా ప్రకటించింది.ఈరోజు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో శీతల గాలులు వీస్తాయి. ఈ సాయంత్రానికి రాజధాని వాతావరణం మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈరోజు ఢిల్లీతో పాటు 14 రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాజస్థాన్‌లో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో తుపాను వచ్చే అవకాశం ఉందని %×వీణ% తెలిపింది. గుజరాత్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పరిస్థితి దారుణంగా మారింది. వచ్చే 24 గంటల్లో మధ్యప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.ఏధ్యప్రదేశ్‌లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్ రాష్ట్రాల్లో గంటకు 50 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ పేర్కొంది. సముద్రంలో అలలు ఎగసిపడే అవకాశం ఉందని సూచనలు జారీ చేసింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం రానున్న 24 గంటల్లో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, హిమాచల్, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్, గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, జార[illegible]ండ్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అయితే తెలంగాణలో వచ్చే ఆరు రోజులు కూడా వర్షాలు కురుస్తాయని వెదర్ రిపోర్ట్ తెలుపగా, ఏపీలో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## కవిత పర్మినెంట్‌గా జైల్‌లో ఉండాలా?...తలసాని ఆగ్రహం

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు ఐదు నెలలుగా తీహాడ్ జైలులో ఉన్న కవిత.. సుప్రీం బెయిల్ మంజూరు చేయడంతో విడుదలకానున్నారు. కవితకు సుప్రీం బెయిల్ మంజూరు చేయడంపై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...కవితకు బెయిల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఇది మోటివేటెడ్ కేసని స్పష్టత వచ్చిందన్నారు.11మందిని అప్రువర్స్‌గా మార్చారన్నారు. వందల కోట్ల కేసని చెప్పి ఒక్క రూపాయి రికవరి చేయలేదని జడ్జిలే స్పష్టంగా చెప్పారన్నారు. బెయిల్ వచ్చిన తర్వాత కొందరు చేస్తున్న కామెంట్స్ మంచిది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అవమానించేలా మాట్లాడటం సరికాదన్నారు. బాధ్యతగల వ్యక్తులు మాట్లాడటం మంచిదికాదన్నారు. కేసులో ఉన్నవారందరికీ బెయిల్ వచ్చిందని.. కవితకు ఎలా బెయిల్ వచ్చింది అనడం హాస్యాస్పదమన్నారు. అంటే కవిత పర్మనెంట్‌గా జైల్‌లో ఉండాలా? అంటూ మండిపడ్డారు. న్యాయమూర్తులను అవమానించేలా మాట్లాడటం బాధాకరమని తలసాని శ్రీనివాస్ అన్నారు.

సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు: దాసోజు

దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. కవితకు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఈడీ ,సీబీఐల దర్యాప్తు తీరును తీవ్రంగా ఆక్షేపించాయని.. వారి వ్యాఖ్యలతో ఈ కేసు నిలవదని స్పష్టమైందన్నారు. కవిత ఓ ఫైటర్ అని చెప్పుకొచ్చారు. జైలు నుంచి విడుదలయ్యాక పార్టీ బలోపేతం కోసం ఆమె పోరాటం కొనసాగుతుందన్నారు. బీజేపీతో పొత్తులో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందని కాంగ్రెస్ నేతలు మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు వాదనకు నిలవవన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి అని..ఆ పార్టీ నేత సిసోడియాకు ఇదే కేసులో బెయిల్ వస్తే కాంగ్రెస్ స్వాగతించి కవిత విషయం వచ్చే సరికి వేరే విధంగా మాట్లాడటం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీ ఆప్ కుమ్మక్కయినట్లాఅని ప్రశ్నించారు. తప్పుడు వాదనలతో కాంగ్రెస్ ప్రజల్లో మరింత పలుచన కావొద్దని హితవుపలికారు.బీఆర్ఎస్‌కు బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని దాసోజు శ్రవణ్ మరోసారి స్పష్టంచేశారు..

## సూడాన్‌లో భారీ వర్షాలకు కూలిపోయిన డ్యాం

కైరో: పోర్టు సూడాన్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్బాత్ డ్యాం లకూలిపోవడంతో



వందలాది ఇళ్లు జలదిగ్బంధంలో చిక్కుకోగా 30 మంది మరణించినట్లు ఐక్య రాజ్య సమితి(యుఎన్)కు చెందిన సంస్థ తెలిపింది. భారీ వర్షాల కారణంగా ఆదివారం రాత్రి డ్యాం కూలిపోగా 20 గ్రామాలు పూర్తిగా ధ్వంసమైనట్లు మానవతా వ్యవహారాల సమన్వయ సంస్థ వెల్లడించింది. డ్యాం చుట్టూ ఉన్న 70 గ్రామాలు భారీ వరదల్లో చిక్కుకున్నాయని తెలిపింది.మరణాల సంఖ్య కచ్చితంగా ఎంత అన్నది తెలియరాలేదని కూడా తెలిపింది. డ్యాంకు పశ్చిమ వైపున భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం డ్యాంను ముంచెత్తంతో డ్యాం కూలిపోయినట్లు సంస్థ తెలిపింది. ఆ ప్రాంతంలో నివసిస్తున్న జనాభాలో 70 శాతం మంది..సుమారు 50,000 మంది వరదల కారణంగా నిరాశ్రయులు అయినట్లు యుఎన్ స్ంస తెలిపింది. 10,000 పశువులు గల్లంతయ్యాయని, 70 పాఠశాలలు పూర్తిగా ధ్వంసమయ్యాయని సంస్థ తెలిపింది.

## నా ప్రాణానికి ముప్పు ఉంది: ఇమ్రాన్ ఖాన్

ఇస్లామాబాద్: తన ఈ పరిస్థితికి సైన్యం, ఐఎస్ఐ కారణమని, తన ప్రాణానికి ముప్పు ఉందని



జైలు జీవితాన్ని గడుపుతున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మంగళవారం పునరుద్ఘాటించారు. ఏడాది కాలంగా అడియాలా జైలులో గడుపుతున్న 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఒక లేఖను పోస్టు చేశారు.విమర్శలను సహించలేకపోతున్న ప్రస్తుత పాక్ పాలకులు దేశ్యాప్తంగా క్షీణిస్తున్న శాంతి భద్రతలకు, వరుస ఓటములను చవిచూస్తున్న పాకిస్తాన్ క్రికెట్ జట్టు నాశనానికి బాధ్యత వహించాలని డిమాండు చేశారు. తన ఖైదుకు సంబంధించిన అన్ని పాలనాపరమైన వ్యవహారాలను ఎఎస్ఐ గుప్పిట్లో పెట్టుకుందని, తనకేమైనా జరిగితే అందుకు సైన్యాధిపతి, ఐఎస్ఐ డిజి బాధ్యులని ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

## సొంత ఖర్చులతో గుంతలను పూడ్చిన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్





**శంకర్‌పల్లి: ఆగస్టు 27: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలోని రెండవ వార్డు గణేష్ నగర్ లో వర్షానికి రోడ్డు కొట్టుకుపోయి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డుకిరువైపుల అడుగుమేర మట్టి కొట్టుకు పోయి కాలువగా మారింది. దీంతో ప్రజల ఇబ్బందులను గమనించిన రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ సొంత ఖర్చులతో మట్టి పోయించి గుంతలను పూడ్చి వేయించారు. ట్రాక్టర్లతో మొరం మట్టిని తెప్పించి పోయించి డోజర్ల సాయంతో చదును చేయించారు. కాలనీ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శంకర్‌పల్లి వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ హబీబుల్లా ఖాన్





**శంకర్పల్లి ఆగస్టు 27: (డైలీ రిపోర్ట్):**వినాయక ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని శంకర్పల్లి %జ×% హబీబుల్లాఖాన్ అన్నారు. మున్సిపల్ మండల పరిధిలోని ఉన్న వివిధ గ్రామాల పట్టణ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలన్నారు. గణేష్ మండపంలో డీజే పాటలు, సినిమా పాటలు పెట్టకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. మండపాలకు తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలన్నారు.

## తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఏకగ్రీవం

**నేటితో ముగిసిన నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ**

**ఇండిపెండెంట్ పద్మరాజన్ నామినేషన్ తిరస్కరణ**

**దీంతో ఏకగ్రీవమైన అభిషేక్ మను సింఘ్వీ**



తెలంగాణ రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవమైంది. రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణకు ఈరోజుతో గడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి సింఘ్వీ, ఇండిపెండెంట్‌గా పద్మరాజన్ నామినేషన్ దాఖలు చేశారు.
ఎమ్మెల్యేలు ఎవరూ బలపరచకపోవడంతో పద్మరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో సింఘ్వీ ఏకగ్రీవమయ్యారు. సింఘ్వీ తరఫున కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎన్నికల అధికారి నుంచి ధృవీకరణ పత్రం తీసుకుంటారని తెలుస్తోంది.సింఘ్వీ గతంలో రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 2006, 2018లో ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఈ ఏడాది మార్చిలో హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పోటీ చేసి ఓడిపోయారు. బీజేపీ అభ్యర్థి చేతిలో ఆయన ఓటమి చవిచూశారు. ఇప్పుడు కేకే రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో సింఘ్వీ ఏకగ్రీవమయ్యారు.

# రామప్ప సుందరమైన టెంపుల్..

-రామప్పను సందర్శించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

-నీటిపై తేలియాడే ఇటుక ప్రత్యక్షంగా తిలకించిన రాష్ట్ర గవర్నర్

-సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

-ములుగు జిల్లా పర్యటనలో అధికారులకు సూచించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

-గవర్నర్ పర్యటనలో అపశ్రుతి













**తెలంగాణ బ్యూరో,ఆగస్టు 27( డైలీ రిపోర్ట్)**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో చివరి వ్యక్తికి అందేలాగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధికారులకు సూచించారు. పెద్ద పెద్ద నగరాల్లో ఉన్న వారికే కాకుండా.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అట్టడుగు వర్గాల వారికి కూడా సంక్షేమ పథకాలు అందేలాగా చూడాలని గవర్నర్ సూచించారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో అధికార యంత్రాంగం చేపట్టిన అభివృద్ధి పనులు క్రింది స్థాయి వారికి చేరేలాగా తీసుకున్న చర్యలని గవర్నర్ అభినందించారు. మంత్రి సీతక్క చొరవ.. మాతా శిశు మరణాలను తగ్గించిన విధానాన్ని జిల్లా అధికారులు గవర్నర్‌కి తెలిపారు. సంక్షేమ శాఖ నుంచి పేదలకు అందిస్తున్నటువంటి పథకాలను వివరాలని గవర్నర్‌కి జిల్లా కలెక్టర్ వివరించారు. 80 గ్రామాల్లో ముంపు కారణంతో నష్టం జరిగిన వారికి ముందస్తుగా చేపట్టిన చర్యలు ఎలాంటి ఫలితాలు వచ్చాయో జిల్లా అధికారులు గవర్నర్‌కి వివరించడంతో జిల్లా యంత్రాంగాన్ని అభినందించడంతో పాటు మంత్రిని అభినందించారు. గవర్నర్ గతంలో ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ మంత్రిగా పనిచేసిన తనకి ములుగు జిల్లాలో చరిత్ర ఆకట్టుకుంది అన్నారు. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్‌లో మంత్రిత్వ శాఖలో పనిచేసిన తనకి మంత్రి చేపట్టిన చర్యలు సంతోషం ఇస్తున్నాయని సూచించారు.

### రామప్ప చాలా సుందరమైన టెంపుల్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు, భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రుద్రేశ్వరుడినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు గవర్నర్ ను పట్టు వస్త్రాలతో సత్కరించి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ప్రొఫెసర్ పాండురంగారావు రామప్ప దేవాలయం ప్రత్యేక విశిష్టత అయిన నీటిపై తేలియాడే ఇటుకను ప్రత్యేకంగా గవర్నర్ కు వివరించారు. అనంతరం ఆలయ గైడ్ ఆలయ చరిత్ర, శిల్పసంపద రమణీయత గురించి కూలంకషంగా గవర్నర్ కు వివరించారు. అనంతరం గవర్నర్ మీడియా తో మాట్లాడుతూ.. రామప్ప దేవాలయం చాలా సుందరమైన దేవాలయం. ఇలాంటి దేవాలయం దేశంలో మరో చోట లేదని అన్నారు. రామప్ప దేవాలయాన్ని చూడడం తనకు సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. యునెస్కో గుర్తింపు ఎప్పుడో రావాల్సినటువంటి గుడి అని కొనియాడారు. రామప్ప టెంపుల్ చాలా బాగుందని.. మరోసారి కుటుంబ సమేతంగా రామప్ప దేవాలయానికి రావాలనుకుంటున్నట్లు గవర్నర్ తెలిపారు. రామప్ప దేవాలయం మహాద్భుత కట్టడమని, దేవాలయ శిల్ప సంపద రమణీయంగా, ఆకర్షణీయంగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. అనంతరం రామప్ప హరిత కాటేజ్ లను, సరస్సును సందర్శించారు. నీటిపారుదల శాఖ ఈఈ రామప్ప సరస్సు విస్తీర్ణం ఆయకట్టు తదితర వివరాలను గవర్నర్ కు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరునాగారం పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఆర్డీవో సత్యపల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్ కు ఘన స్వాగతం

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ములుగు జిల్లా కు చేరుకున్నారు. గవర్నర్ తోలుత యాదాద్రి జిల్లా పర్యటన అనంతరం రోడ్ మార్గంలో ములుగు జిల్లాకు అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. గవర్నర్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రమణ, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. సంప్రదాయ నృత్యరీతులతో గవర్నర్ కు స్వాగతం పలికారు.

### రచయితలు, కవులు, కళాకారులు, అవార్డు గ్రహీత క్రీడాకారులు, ప్రముఖులతో రాష్ట్ర గవర్నర్

రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ రాచర్ల గణపతి, డాక్టర్ అంబటి శ్రీజన్, చల్ల మౌనిక, పి రజిత, పాలడుగు వెంకటేశ్వరరావు, కాజంపురం దామోదర్, కొమరం ప్రభాకర్, డాక్టర్ కొండల రామయ్య తదితరులు గవర్నర్ తో పరిచయ కార్యక్రమం చేసి చర్చగోష్టి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రమణ, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ లు ఉన్నారు.

### గవర్నర్ ములుగు పర్యటనలో అపశ్రుతి..

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ములుగు జిల్లా పర్యటనలో భాగంగా అక్కడ ఓ అనుకోని సంఘటన చోటు చేసుకుంది. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రే హౌండ్స్‌తో అధికారులు ముందస్తుగా భారీగా ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. అయితే భద్రత నేపథ్యంలో వెంకటాపూర్ మండలంలోని దట్టమైన అడవిలో విధుల్లో ఉన్న గ్రేహౌండ్ పోలీస్ కానిస్టేబుల్ గుండ్ల ప్రశాంత్ అనే వ్యక్తిని విష పురుగు కాటు వేసింది. దీంతో అతను తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తోటి సిబ్బంది హుటాహుటున కానిస్టేబుల్‌ను వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత లు సుమారు గంటపాటు శ్రమించి వైద్య సేవలను అందించి కానిస్టేబుల్ ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడకు వచ్చే వరకు వైద్య చికిత్స అందించారు. అనంతరం స్థానిక అంబులెన్స్ లో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మరికొంత మెరుగైన వైద్యం అందించారు. ప్రశాంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నట్లు అక్కడి వైద్యులు తెలిపారు.

# హిరణ్యకశ్యప ఇంకా ఎన్నేళ్లు చేస్తారు..



హిరణ్యకశ్యప ఇంకా ఎన్నేళ్లు చేస్తారు..? దగ్గుబాటి వారసుడు రానా తో హిరణ్య కశ్యప సినిమా చేయాలని అనుకున్నాడు దర్శకుడు గుణశేఖర్.దగ్గుబాటి వారసుడు రానా తో హిరణ్య కశ్యప సినిమా చేయాలని అనుకున్నాడు దర్శకుడు గుణశేఖర్. ఆయన రుద్రమదేవి రిలీజ్ టైం లోనే ఈ సినిమా గురించి క్రేజీ న్యూస్ వైరల్ అయ్యాయి. ఐతే అప్పటి నుంచి ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదు. తర్వాత గుణశేఖర్ శాకుంతలం సినిమా తీశారు. ఆ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విఫలమైంది. సినిమా కోసం సమంత, గుణశేఖర్ పెట్టిన శ్రమ అంతా వృధా అయ్యింది. ఆ సినిమా ఎఫెక్ట్ రానాతో చేయాలి అనుకున్న హిరణ్యకశ్యప సినిమా మీద కూడా పడిందని చెప్పుకొచ్చారు. చరణ్ కి తండ్రైతే నో...! రానా త్రివిక్రం ఆధ్వర్యంలో హిరణ్య కశ్యప సినిమా చేయాలని సన్నాహాలు చేశారు. ఐతే గుణశేఖర్ మాత్రం ఆ ప్రాజెక్ట్ పై సీరియస్ అయ్యారు. తను రాసుకున్న కథను వేరొకరు సినిమాగా ఎలా తీస్తారని కాస్త ఫైర్ అయ్యారు. ఐతే ఎవరు చేస్తారు ఎలా చేస్తారు అన్నది తెలియదు కానీ హిరణ్యకశ్యప తో రానా వస్తాడని వెయిట్ చేస్తున్న దగ్గుబాటి ఫ్యాన్స్ మాత్రం అసంతృప్తితో ఉన్నారు. ఈమధ్య రానా సినిమాల వేగం తగ్గించాడు. విరాటపర్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా తన నెక్స్ట్ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. రానా కరెక్ట్ గా ప్లాన్ చేస్తే స్టార్ డైరెక్టర్ తో సినిమా పెద్ద పనేం కాదు. కానీ రానా ఎందుకో ఇలా టైం పాస్ చేస్తున్నాడు. కల్కి లో మహాభారతం టచ్ చేశారు అందుకే ఆ సినిమా చివర్లో ఇచ్చిన ట్విస్ట్ కి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. %ూశ్రీంశీ =ఝుం% – దేవర.. ఇదే కంటిన్యూ అయితే చాలు! సో ఇప్పుడు ఆడియన్స్ మన ఇతిహాస కథలు తెర మీద చూడాలని ఆసక్తి చూపిస్తున్నారు. హిరణ్యకశ్యప కథ కూడా తెర మీదకు తెస్తే కచ్చితంగా ఆ సినిమాకు నేషనల్ వైడ్ గా సూపర్ క్రేజ్ ఏర్పడుతుంది. త్రివిక్రం తో మూవ్ అవుతాడా లేదా గుణశేఖర్ తోనే కానిస్తాడా అన్నది తెలియదు కానీ రానా హిరణ్యకశ్యప సినిమా చేస్తే చూడాలని ఫ్యాన్స్ ఉత్సాహంగా ఉన్నారు. మరి ఈ సినిమా ఇప్పటికైనా ముందుకు వెళుతుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. రానా ప్రస్తుతం రానా నాయుడు 2 సీరీస్ షూట్ లో పాల్గొంటున్నాడు. రానా నాయుడు 2 లో విక్టరీ వెంకటేష్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. మొదటి సీజన్ హిట్ అవ్వడంతో రానా నాయుడు 2 ని ఇంకాస్త క్రేజీగా ప్లాన్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

# గులాబీ అందంలో గుభాళిస్తోన్న సికిందర్ బ్యూటీ!



గులాబీ అందంలో గుభాళిస్తోన్న సికిందర్ బ్యూటీ! బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా సెన్సేషన్ తెలిసిందే. ఎలాంటి డిజైనర్ లో నైనా శామా సెగలు పుట్టిం చాల్సిందే బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా సెన్సేషన్ తెలిసిందే. ఎలాంటి డిజైనర్ లో నైనా శామా సెగలు పుట్టిం చాల్సిందే. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి. హీటెక్కించే ఘాటు ఫోజుల్లో కిక్కు ఏమాత్రం తగ్గదు. డిజైనర్ దుస్తులేసినా..చీర కట్టినా షామా బ్యూటీకి తిరుగుండదు. ట్రెండ్ ని ఫాలో అవ్వడం కాదు..ట్రెండ్ ని సెట్ చేసే టైపు. ఈ మధ్య కాలంలో శామా వేడి మరింత రెట్టింపు చేసింది.తప్పదంటూ కాంపిటీషన్ మార్కెట్ లో ముందుకు సాగిపో తుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. వేకువజామునే తొలి సూర్య కిరణాలు నా సొంతం అంటూ అమ్మడిలా అందమైన లోకేషన్ లో కెమారాకి ఫోజులిచ్చింది. .అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. 'సోనోరిటా' అంటూ ఓ హిందీ సాంగ్ తో మరింత ఉత్సాహాన్నింపింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. శామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే 'ప్రేమ్ అగాన్' సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'మన్' ..'ది డెడ్లీ పార్ట్'.. 'బస్తీ'..'దూమ్ ధడాకా'..'కాంట్రాక్ట్' ..'సెక్సాహెూలిక్' లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన 'బైపాస్ రోడ్' రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది.

# వీపు అందం చూపిస్తూ మతి పోగొడుతోంది



తిక్క... నెక్ట్స్ ఏంటి సినిమాలతో అలరించిన ముద్దుగుమ్మ లారిస్సా బోనేసి. బ్రెజిల్ కు చెందిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో తెగ హడావుడి చేస్తోంది. అందంగా ఉండే ఈమె తన అందాన్ని మరింత అందంగా కనిపించేలా ఆకట్టుకునే కాస్ట్యూమ్స్ తో కన్నుల విందు చేస్తూ ఉంది.తాజాగా ఈమె ఇలాంటి హాట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. సాధారణంగానే అందంగా ఉండే లారిస్సా బోనేసి ఈ ఔట్ ఫిట్ లో మరియు ఈ ఫోజ్ లో మరింత అందంగా ఉంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయి అందం ఉన్నా కూడా పాపం అదృష్టం కలిసి రాకపోవడంతో ఆఫర్లు పెద్దగా రావడం లేదు. అందాల లారిస్సా బోనేసి ముందు ముందు అయినా ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి. ఇక నుండి తెలుగు సినిమాల్లోనే కాకుండా ఇతర భాషల సినిమాల్లో కూడా ఈమె నటించాలని ఆశ పడుతోంది. హీరోయిన్ గా లారిస్సా బోనేసి చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా విదేశీ ముద్దుగుమ్మ అవ్వడం వల్ల ఈమెకు ఇక్కడ మంచి పాపులారిటీ దక్కింది. ముందు ముందు సోషల్ మీడియాలో ఇలాగే అందంగా కనిపించే ఫోటోలను షేర్ చేస్తే తప్పకుండా బిజీ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.





# దేవర సౌండ్ లో శనివారం అమ్మాయి.. వ్వాటే క్యూట్

దేవర సౌండ్ లో శనివారం అమ్మాయి.. వ్వాటే క్యూట్ ఇందులో జాన్వీ కపూర్, జూనియర్ ఎన్టీఆర్ మీద చిత్రీకరించిన రొమాంటిక్ మెలోడీ సాంగ్ చుట్టమల్లే సూపర్ సక్సెస్ అయ్యింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న దేవర చిత్రం నుంచి రెండు సాంగ్స్ రిలీజ్ అయిన సంగతి అందరికి తెలిసిందే. ఇందులో జాన్వీ కపూర్, జూనియర్ ఎన్టీఆర్ మీద చిత్రీకరించిన రొమాంటిక్ మెలోడీ సాంగ్ చుట్టమల్లే సూపర్ సక్సెస్ అయ్యింది. ఈ సాంగ్ కి పబ్లిక్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో ఈ సాంగ్ విపరీతంగా వైరల్ అవుతోంది. చాలా మంది ఈ సాంగ్ తో షార్ట్ వీడియోస్ చేస్తున్నారు. హిరణ్యకశ్యప ఇంకా ఎన్నేళ్లు చేస్తారు..? పాట కూడా యుట్యూబ్ లో ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. ఇదిలా ఉంటే ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించిన సరిపోదా శనివారం మూవీ ఆగష్టు 29న థియేటర్స్ లోకి వస్తోంది. నాని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవుతోన్న మూవీ కావడంతో అన్ని భాషలలో సినిమాని ప్రమోట్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్ యాక్టివిటీస్ లో ప్రియాంకా అరుళ్ మోహన్ కూడా చురుకుగా పాల్గొంటింది. ఈ ప్రమోషనల్ యాక్టివిటీస్ లో ఇంటరెస్టింగ్ మూమెంట్స్ ని జతచేసి ప్రియాంకా అరుళ్ మోహన్ ఓ వీడియోగా క్రియేట్ చేసి తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ వీడియోకి దేవర సినిమాలోని చుట్టమల్లే సాంగ్ ని ప్రియాంకా జతచేయడం విశేషం. చాలా మంది భార్యాభర్తలు, ప్రేమికులు ఈ సాంగ్ కి డాన్స్ జోడించి యుట్యూబ్ లో షేర్ చేస్తున్నారు. అయితే ప్రియాంకా అరుళ్ మోహన్ మాత్రం వెరైటీగా సరిపోదా శనివారం ప్రమోషన్స్ లో మూమెంట్స్ ని ఈ సాంగ్ కి జత చేసింది. దేవర.. ఇదే కంటిన్యూ అయితే చాలు! ఇన్ స్టాగ్రామ్ లో ప్రియాంకా అరుళ్ మోహన్ షేర్ చేసిన ఈ వీడియోని ఏకంగా 3.27 లక్షల మంది లైక్ చేయడం విశేషం. ఈ వీడియోలో ప్రియాంకా చాలా అందంగా ఉందంటూ ఆమె అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు. దేవర సాంగ్ ని ఈ విధంగా కూడా ఉపయోగించొచ్చా అంటూ కొంతమంది ఆ వీడియోపై ఇంటరెస్టింగ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రియాంకా అరుళ్ మోహన్ నానితో చేస్తోన్న రెండో సినిమా సరిపోదా శనివారం. ఇది వరకు గ్యాంగ్ లీడర్ సినిమాలో ప్రియాంకా నానికి జోడీగా నటించింది. ఆ మూవీ కమర్షియల్ గా సక్సెస్ కాలేదు.